క్లుప్తంగా

పంటలకు సరిపడా సాగునీరు అందించాలి



వరి పంటను పరిశీలిస్తున్న నాయకులు

బోధన్ రూరల్ : మండలంలోని డీ40 కెనాల్ పరిధిలోని రైతులకు సరిపడా సాగు నీరు అందించి పంటలు ఎండిపోకుండా చూడాలని బీజేపీ నాయకులు సిర్ప సుదర్శన్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని అమ్దాపూర్, ఊట్‌పల్లి గ్రామ శివార్లో ఎండిపోతున్న పంట పొలాలను బీజేపీ నాయకులు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీ40 కెనాల్ ద్వారా నిజాంసాగర్ నీటిని తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు.

కార్ల్ మార్క్స్‌కు ఘన నివాళి



నినాదాలు చేస్తున్న నాయకులు

ఆర్మూర్‌టౌన్ : సీపీఎం ఆర్మూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కార్ల్ మార్క్స్ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం పార్టీ కార్యాలయంలో మార్క్స్ చిత్రపటానికి నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం సీపీఎం డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, సీపీఐ(ఎం–ఎల్) డివిజన్ కార్యదర్శి దాసు మాట్లాడుతూ మార్క్స్ పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాలను చైతన్యవంతం చేశాడన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కూతాడి ఎల్లయ్య, నాయకులు దండుగల సాయిలు, నవీద్, భామండ్ల రవి, కుల్దీప్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి నలంద హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ఆర్మూర్ ఎంపీఐ వివేకనంద రెడ్డి, ఎంఈవో రాజ గంగారాం, ఈ అభ్యాస్ అకాడమీ వ్యవస్థాపకులు డాక్టర్ భువనగిరి పాణి పవన్ శాస్త్రి, జబర్దస్త్ టీవీ షో నటులు ఇమ్మానుయేల్, నూకరాజు, సీరియల్ నటులు ప్రత్యూష, వినిత రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన పౌరాణిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ లక్కారం ప్రసాద్, ప్రిన్సిపల్ లక్కారం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుక



కేసీఆర్‌తో ప్రశాంత్ రెడ్డి

కమ్మర్‌పల్లి/వేల్పూర్: మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు బర్త్ డే కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. మాజీ సీఎం కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి కలిశారు. శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా కేసీఆర్ వద్ద ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.



కేక్ కట్ చేస్తున్న నాయకులు

పేకాట స్థావరంపై దాడి

కమ్మర్‌పల్లి: మండలంలోని హాసాకొత్తూర్ గ్రామ పరిధిలోని మారుతి నగర్‌లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై అనిల్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి రూ. 5,230 నగదుతో పాటు, నాలుగు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. గ్రామాల్లో ఎవరైనా పేకాట ఆడితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.



నందిపేటలో రంగులతో సందడి చేస్తున్న చిన్నారులు



పెర్కిట్: ఆర్మూర్‌లోని జిరాయత్‌నగర్ కాలనీలో..



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లోని రాంనగర్ కాలనీలో..



మాక్లూర్ మండల కేంద్రంలో..



బోధన్‌లోని వెంకటేశ్వర కాలనీలో..



బాల్కొండ: రెంజర్లలో..



ఎడపల్లి మండలం రాణాకలాన్‌లో..



వేల్పూర్‌లో..



మోర్తాడ్‌లో..



రుద్రూర్‌లో..

ఘనంగా హోలీ సంబురాలు

బోధన్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లో శుక్రవారం హోలీ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో పాటు యువత కేరింతలు కొడుతూ రంగులను చల్లుకుని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు చోట్ల ఇళ్లలో చిన్నారులకు కుదుకల పేర్లు వేశారు. ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి బోధన్‌లో హెడ్‌పోస్టాఫీస్ వద్ద వైదిక సంప్రదాయం ప్రకారం యజ్ఞం, అనంతరం కామ దహన కార్యక్రమం నిర్వహించారు.

– సాక్షి నెట్ వర్క్



బాల్కొండ మండల కేంద్రంలో..



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో హోలీ జరుపుకుంటున్న చిన్నారులు



రెంజల్: తాడ్‌బిలోలి గ్రామంలో..



నవీపేటలో..



బోధన్‌లో..



రెంజర్లలో కుదుకల పేర్లు వేసుకుంటున్న చిన్నారులు



బోధన్‌లో కామదహనం నిర్వహిస్తున్న ఆర్య సమాజ్ ప్రతినిధులు

శిథిలావస్థలో బ్రిడ్జి



ప్రమాదకరంగా మారిన రంగాచారి నగర్ కాలనీ బ్రిడ్జి

- భయాందోళనలో ప్రజలు
- పట్టించుకోని అధికారులు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో చేనేత కాలనీ, దూదేకుల కాలనీ, జర్నలిస్ట్ కాలనీ, హౌసింగ్ బోర్డ్, రంగాచారి నగర్ కాలనీలను కలుపుతున్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరింది. ఆయా కాలనీలకు త్వరగా వెళ్లేందుకు ఈ బ్రిడ్జి ఉపయోగపడుతుంది. ఈబ్రిడ్జిపై ప్రయాణించేందుకు ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం ఈబ్రిడ్జిని నిర్మించారు. బ్రిడ్జి పైన, క్రింద భాగంలో కూడా పగుళ్లు ఏర్పడ్డాయి. వర్షాకాలంలో నీరు చేరడం, జంతువుల సంచారంతో మరింత దెబ్బతినే అవకాశముంది. ప్రస్తుతం కెనాల్‌లో నీరు పారుతుండంతో ఏదైనా సంఘటన జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆయా కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు.

తక్షణ చర్యలు చేపట్టాలి

అధికారులు బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించి, ప్రమాద సూచిక బోర్డులు పెట్టడం, తాత్కాలిక మరమ్మతులు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.అలాగే కొత్త బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

చర్యలు తీసుకోలేదు

పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.నూతన బ్రిడ్జిని నిర్మించకపోతే రాబోయే రోజుల్లో ప్రమాదమే జరిగే అవకాశం ఉంది.

– శరత్, రంగాచారినగర్,ఆర్మూర్

నిధులు మంజూరయ్యాయి



బ్రిడ్జి నిర్మాణానికి టీయూఎఫ్ఐడీసీ కింద రూ.కోటి నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే టెండర్లు వేస్తాం. బ్రిడ్జ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం.

– రాజు, మున్సిపల్ కమిషనర్, ఆర్మూర్

పంటల పరిశీలన



పంటలను పరిశీలిస్తున్న అధికారులు

రెంజల్(బోధన్): మండలంలోని నీలా శివారులో శుక్రవారం అధికారులు వరి పంటను పరిశీలించారు. వ్యవసాయ, నీటి పారుదల శాఖల అధికారులు పెద్ద వాగు కింద రైతులు సాగు చేసిన పంటలను సందర్శించారు. బోరు బావి సౌకర్యం లేకుండా వరిపంట వేయడంతో ఎండిపోతుందని, కాలువ నీటి పారకం సైతం లేకపోవడంతో ఓ రైతుకు చెందిన పొలం బీటలు వారుంతుందని పేర్కొన్నారు. చుట్టూ పక్కలా రైతులకు చెందిన బోర్ల నుంచి నీటిని తీసుకుని పంటను కాపాడుకోవాలని సదరు రైతుకు అధికారులు సూచించారు. ఒక్క రైతుకు తప్ప మిగిలిన రైతుల పంటలకు ఎలాంటి నష్టం లేదని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావ్, ఏఈ భుజేందర్, ఏఈవో సాయిలు, మాజీ వైస్ ఎంపీపీ యోగేశ్, రైతులు పాల్గొన్నారు.

కాల్వకు మరమ్మతులు చేయించిన రైతులు



జేసీబీతో కాల్వ మరమ్మతులు చేయించుకుంటున్న ఆయకట్టు రైతులు

రెంజల్(బోధన్): మండలంలోని నీలా క్యాంప్ శివారులో నిజాంసాగర్ కాల్వకు ఆయకట్టు రైతులు శుక్రవారం జేసీబీతో మరమ్మతులు చేయించుకున్నారు. పంటలకు సాగు నీరందించే పంట కాల్వ పూడుకపోవడంతో చివర ఆయకట్టుకు నీరందక రైతులు సాగు నీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయకట్టు రైతులు పంటను కాపాడుకునేందుకు జేసీబీతో కాల్వ మరమ్మతులు చేయించుకోవడంతో చివరి వరకు నీరందుతుందని కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యాక్షుడు ఎంఎల్ రాజు పేర్కొన్నారు. రైతులు ఆరోగ్య రాజు, బెల్లంకొండ ఫ్రాంచెస్‌రావులు పనులను పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

అలరించిన కుస్తీపోటీలు



బొప్పాపూర్‌లో తలపడుతున్న మల్లయోధులు

రుద్రూర్: మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. ప్రతి ఏడాది హోలి సందర్భంగా గ్రామంలో కామ దహనం, హోలి రోజు కుస్తీ పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పేర్కొన్నారు. తొలి కుస్తీ రూ. వంద నుంచి ప్రారంభమై చివరి కుస్తీ రూ. 501 వరకు కొనసాగింది. ఈకుస్తీ పోటీల్లో ముజ్జు అనే యువకుడు విజేతగా నిలిచాడు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పట్ల సురేష్, మాజీ జెడ్పీటీసీ నారోజి గంగారాం, గ్రామ పెద్దలు గంగారాం, సురేందర్, సంతోష్ పటేల్, పాపయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరసన దీక్షలు



రెంజల్‌లో దీక్ష చేస్తున్న నాయకులు




సాలూర మండల కేంద్రంలో ...

రెంజల్/బోధన్/రుద్రూర్ : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. రెంజల్‌లో చేపట్టిన ఈదీక్షలు శుక్రవారం నాటికి ఐదో రోజుకు చేరుకున్నాయి. సాలూర తహసీల్దార్ ఆఫీస్ ఎదుట, పోతంగల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలు మూడో రోజుకు చేరాయి. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి భూమయ్య, ఎమ్మార్పీఎస్ సాలూర మండల అధ్యక్షుడు భూరే శంకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం అమల్లోకి వచ్చేంత వరకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను నిలిపివేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోశెట్టి, మోహన్, నరేష్, రవిప్రసాద్, ప్రభాకర్, శ్యామ్, అశోక్, దిలీప్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దహనం



వేల్పూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



కమ్మర్‌పల్లిలో ..



నందిపేటలో బస్టాండ్ వద్ద..

కమ్మర్‌పల్లి/ఆర్మూర్‌టౌన్/నందిపేట్/వేల్పూర్ : అసెంబ్లీలో ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు పలు చోట్ల నిరసన తెలిపారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కమ్మర్‌పల్లి, నందిపేట, వేల్పూర్ మండలాల్లో, ఆర్మూర్ మామిడిపల్లి చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా నందిపేటలో జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అపహాస్యం చేస్తుందన్నారు. ప్రశ్నించే గొంతులు నొక్కడం సరికాదన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆర్మూర్ సి. ప్రభాకర్ ACO : 9010585333
నిజామాబాద్ అర్బన్ & రూరల్ జి. రాంనాథ్ : 9849180084
బాల్కొండ ప్రదీప్ : 7893150102
బోధన్ ఎ.శివ : 9848956776
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899